## కందులు జూన్ నెలలో కందిపోయాయా..?

**అగళి, జూన్ 13 ప్రభాతవార్త** : నిరుపేద రేషన్ కార్డు దారులకు ప్రతి నెల బియ్యంతోపాటు చెక్కెర, కందిబేడలు, చింతపండు, మైదాపిండి, ఇలాంటి వస్తువులు దాదాపు 8 నుంచి 10 కార్డు దారులకు సరఫరా చేసే వారు. కానీ ఇటీవల కాలంలో కేవలం బియ్యం, చెక్కెర, కందిబేడలతో సరిపెట్టేవారు. ఈ జూన్ నెలలో మాత్రం కందులు కూడా రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేయక కందిపోయాయా అని కార్డు దారులు ప్రశ్నిస్తున్నారు. రేషన్‌కార్డు దారులకు కంది, చెక్కెర, మైదాపిండి, కారం, ఉప్పు లాంటి వాటిని పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని జడ్పిటిసి ఉమేష్ డిమాండ్ చేశారు. పేదలు చౌక డిపోల ద్వారా పంపిణీ చేసే వాటిపైనే ఆధారపడి ఉంటారని కావున పేదలకు క్రమం తప్పకుండా కందితోపాటు ఇతర వస్తువులను పంపిణీ చేయాలని జడ్పిటిసి డిమాండ్ చేశారు.

## తరచూ ప్రమాదాలు.. ఇప్పటికే ఆరుగురి మృత్యువాత

### - హెచ్చరిక బోర్డులు పెట్టరా.. ?

**అగళి, జూన్ 13 ప్రభాతవార్త** : మండలంలో ఎన్‌హెచ్ 544 హైవే రోడ్డు పనులు పూర్తి అవడంతో ఇక్కడ వాహనాల రాకపోకలు అధికంగా ఉన్నాయి. కొడికొండ చెక్‌పోస్టు నుంచి కర్ణాటక రాష్ట్రం శిర వరకు ఎన్‌హెచ్ రోడ్డు మంజూరు అవడం అది అగళి మండలంలో పూర్తి కావడంతో లారీలు, బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్ల రాకపోకలు అధికమయ్యాయి. ఉల్లెకెర హైవే రోడ్డుతోపాటు రామనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇప్పటికే ఐదారు మంది మృత్యువాత పడ్డారు. ఇరిగేపల్లి నుంచి ఉల్లెకెర నుంచి హైవే రోడ్డు ఎక్కించడానికి వాహనాలు వస్తుంటాయి. హైవే రోడ్డులో మాత్రం అధిక స్పీడులో వాహనాలు వెళ్తుంటాయి. ఉల్లెకెర ఇరిగేపల్లి లాంటి చోట్ల ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం 10వ తరగతి ఉత్తీర్ణుడైన వేణు ద్విచక్ర వాహనానికి కర్ణాటక రాష్ట్రం శిరాకు సంబంధించిన కారు డ్రైవర్ స్పీడుగా వచ్చి కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మరో తమ్ముడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పదవ తరగతి పాసై కళాశాలలో చేరి నూతన వస్త్రాలు తీసుకురావడానికి అగళికి వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా వచ్చి కారు ఢీ కొట్టడంతో మృతి చెందాడు. ఇలాంటి సంఘటనలు ఆ ప్రాంతంలో ఐదారు జరిగాయి. కావున సంబంధిత హైవే అథారిటీ వారు చొరవ తీసుకుని హైవే రోడ్డు నిర్మాణం పూర్తి అయిన చోట ఎక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టాలని మండలప్రజలు కోరుతున్నారు.

## మాకు మద్యం బార్‌లు వద్దు పరిశ్రమలు కావాలి

### - వెంకటమ్మనహళ్లి గ్రామస్తులు


నిర్మాణంలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ ముందు ధర్నా చేస్తున్న వెంకటమ్మనహళ్లి గ్రామస్తులు

**పావగడ, జూన్ 13 ప్రభాతవార్త** : కర్ణాటక రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన పావగడ తాలూకాలోని ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన వెంకటమ్మనహళ్లి (ఎగువపల్లి) గ్రామ సమీపంలో సిఎల్ 9 బార్ అండ్ రెస్టారెంట్‌కు ఎక్సైజ్ అధికారులు అనుమతిచ్చారని దానిని రద్దు పరచాలని వెంకటమ్మనహళ్లి గ్రామస్తులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతంలో బార్‌లు రెస్టారెంట్లు కాదని చిన్నచిన్న పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదుగుదలకు ప్రభుత్వం సహకరించాలన్నారు. ఇంతకు మునుపు నక్సల్స్ పిడిత ప్రాంతంలో పేరుగాంచిన వెంకటమ్మనహళ్లి ప్రజలం అనేక ఇబ్బందులు పడ్డామని ఈ మధ్య కాలంలో ప్రభుత్వం వల్లూరు, తిరుమణి గ్రామ పంచాయితీల పరిధిలోని రైతుల నుంచి 13వేల ఎకరాలకు 30 సంవత్సరాల పాటు లీజుకు తీసుకొని ఆసియాఖండంలోనే అతిపెద్ద సోలార్‌పార్క్‌ను నిర్మించిందని ఇప్పుడిప్పుడే ఇక్కడ ప్రజలు ఆర్థికంగా కుదుటపడుతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో ఇంకా చిన్నచిన్న పరిశ్రమలు స్థాపించి మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు దోహదపడాలని కోరారు. వెంకటమ్మనహళ్లి సమీపంలో నిర్మిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్‌తో ఇక్కడ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోక తప్పదని ముఖ్యంగా యువత పెడదారి పడే అవకాశాలు ఉన్నాయని, అంతేకాక ఆంధ్ర సరిహద్దులో ఉండడంతో అక్కడినుంచికూడా అధికసంఖ్యలో వస్తారని దీనితో ఎప్పుడుఏం జరుగుతుందో తెలయని పరిస్థితులు నెలకొంటాయన్న భయాన్ని వ్యక్త పరిచారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకుని ఇక్కడ నెలకొల్పుతున్న బార్ అండ్ రెస్టారెంట్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయునిపై చీటింగ్ కేసు నమోదు


మాట్లాడుతున్న ఎస్సై రమేష్

**పెనుకొండ, జూన్ 13 ప్రభాతవార్త** : భూ వ్యవహారంలో మోసగించి డబ్బు కాజేసిన సంఘటనలో ఉపాధ్యాయునిపై చీటింగ్ కేసు నమోదైన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై రమేష్‌బాబు అందించిన వివరాలు మేరకు పెనుకొండకు చెందిన మధు అనే ఉపాధ్యాయుడు 2017లో పెనుకొండ పట్టణంలోని సర్వే నెంబర్ 693/1లో 45 సెంట్లు భూమిని రూ.32 లక్షలకు అనంతపురం పట్టణానికి చెందిన చలపతికి అమ్మకం చేశారని తెలిపారు. ఈ భూమి పద్మావతి అనే మహిళ ద్వారా అగ్రిమెంట్ చేసినట్లు పత్రాలను సృష్టించారన్నారు. ఈ పత్రాలను చూపి చలపతి వద్ద రూ.20 లక్షల అడ్వాన్సుగా మధు తీసుకున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో అడ్వాన్స్ ఇచ్చిన చలపతి పలు మార్లు భూమిని రిజిస్ట్రేషన్ చేయించమని కోరిన ఉపాధ్యాయుడు స్పందించలేదన్నారు. దీంతో చలపతి అగ్రిమెంట్ రాయించిన పద్మావతిని ఆశ్రయించడంతో ఉపాధ్యాయుని బండారం బయటపడింది అన్నారు. భూమిని నేను నీకు అమ్మలేదని, మధుకు అమ్మానని అసలు నేను అగ్రిమెంట్ ఎవరికి రాసి ఇవ్వలేదని ఆమె చలపతికి వివరించిందన్నారు. దీంతో కంగుతిన్న చలపతి తన డబ్బు తిరిగి ఇవ్వాలని మధుని డిమాండ్ చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుడు డబ్బు తిరిగి ఇవ్వకుండా తనను మోసగించాడని చలపతి ఫిర్యాదు చేశాడన్నారు. విచారణ చేసి ఉపాధ్యాయునిపై 420, 471, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## మండల తహాశీల్దారుగా మారుతి

**అగళి, జూన్ 13 ప్రభాతవార్త** : మండల తహాశీల్దారుగా మారుతి పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరి పదోన్నతిపై అగళి మండలానికి వచ్చినట్లు తెలిపారు. వీరు గతంలో కుందుర్పిలో పనిచేస్తూ అగళి మండలానికి బయల్దేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖితను కలిసిన వైకాపా నాయకులు


ఏడిసిసి బ్యాంకు చైర్మన్‌ను కలిసిన వైసిపి నాయకులు

**విడపనకల్లు, జూన్ 13 ప్రభాతవార్త** : అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖితను మండల వైసిపి నాయకులు, ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి అభిమాని హవళిగి భూమా విజయ్‌లు ఉరవకొండలోని ఏడిసిసి బ్యాంకులో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏడిసిసి బ్యాంకులో రైతులకు పంట రుణాలు సకాలంలో అందడంలేదని బ్యాంకు రుణాల మంజూరు సమస్యలపై ఏడిసిసి బ్యాంకు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధను, నాగరాజు, తిమ్మప్ప, పాల్గొన్నారు.

## అనంత ఆణిముత్యాలు ప్రతిభ అవార్డులకు ఎంపికైన విద్యార్థులు వీరే

### -15న జెడ్పీ సెంట్రల్ హైస్కూల్‌లో అందజేయనున్న అధికారులు


విలేఖరులతో మాట్లాడుతున్న ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న ప్రతిభా అవార్డులకు నియోజకవర్గస్థాయిలో 10వ తరగతిలో నలుగురు, ఇంటర్‌లో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప మంగళవారం తెలిపారు. 2022-23 మార్చి/ఏప్రిల్‌లో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జ్యోతిరావు పూలే పెన్నహోబిళం గురుకుల పాఠశాల విద్యార్థి ఎస్.పవన్‌కుమార్, వెంకటాంపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఆర్.సాయిగోపాల్ నాయక్ (579 మార్కులు) ఒక్కొక్కరికి 15,000 రూపాయలు, పెన్నహోబిళం గురుకుల పాఠశాల విద్యార్థి ఎస్.శశాంక్ (563 మార్కులు) 10,000 రూపాయలు, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.యాసిన్‌తాజ్ (562 మార్కులు) 5,000 రూపాయలు నగదు పురస్కారం అందుకోనున్నారన్నారు. ఇంటర్మీడియట్‌లో ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని కె.దేవి (975 మార్కులు) 15,000 రూపాయలు, బాలికల జూనియర్ కళాశాలకు చెందిన హెచ్ఈసీ విద్యార్థిని బి.స్రవంతి (770 మార్కులు) 15,000 రూపాయలు, బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థిని ఆర్.పూజిత (910 మార్కులు) 15,000 రూపాయలు, ఏపీ మోడల్ స్కూల్ కాలేజ్‌కు చెందిన సీఈసీ విద్యార్థిని కె.షహీద (947 మార్కులు) 15,000 రూపాయలు నగదు ప్రోత్సాహకం అందనుందని తెలిపారు. ఈనెల 15వ తేదీన పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో వారికి నగదు పురస్కారాలు అందించడం జరుగుతుందని ఎంఈఓ వివరించారు.

## రాకెట్ల జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న విద్యా కానుకల కిట్ల పంపిణీ


విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త** : ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని రాణించాలని పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ యం.అశోక్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుకల కిట్ల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు అధ్యక్షతన జరుగగా ఆయన స్థానిక వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యం.అశోక్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో నాడు-నేడు కార్యక్రమాన్ని చేపట్టి నేడు పాఠశాలల రూపురేఖలను మార్చేశారన్నారు. రాష్ట్రంలో గత 70 సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వమూ ఖర్చు పెట్టనన్ని నిధులను విద్యకు ఖర్చు పెడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలందించండి

### - ఉరవకొండ బ్రాంచి తనిఖీలో ఏడీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ యం.లిఖిత


ఉరవకొండ బ్రాంచిను తనిఖీ చేస్తున్న ఏడీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ యం.లిఖిత

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త** : వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఏడీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ యం.లిఖిత సూచించారు. ఉరవకొండ పట్టణంలోని ఏడీసీసీ బ్యాంక్ బ్రాంచిను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాంకులో రికార్డులను తనిఖీ చేసిన ఛైర్‌పర్సన్ బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు పలువురిని పలుకరించి బ్యాంకు సేవలపై ఆరా తీశారు. రైతులకు, ప్రజలకు బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రుణాల రీకవరిపై దృష్టి సారించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. వాణిజ్య బ్యాంకుల కంటే ఏడీసీసీబీలో రుణాలపై ఇస్తున్న వడ్డీ రాయితీ, నూతన పథకాలను వినియోగదారులకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఇంచార్జ్ మేనేజర్ డి.శ్యామలగౌరి, సూపర్‌వైజర్ ఎస్.గురుప్రసాద్, పీఏసీఎస్‌ల సీఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో సజావుగా ఆలయ భూముల వేలం

### -6.02 ఎకరాలకు మునుపటి కంటే 3,150 ఆదాయం పెరుగుదల


పెన్నహోబిళంలో జరిగిన ఆలయ భూముల వేలం దృశ్యం

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాత వార్త** : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణంలో మంగళవారం నిర్వహించిన ఆలయ భూముల వేలాలు సజావుగా కొనసాగాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, తాడిపత్రి గ్రూప్ టెంపుల్స్ ఈఓ యం.సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఆమిద్యాల గ్రామానికి చెందిన 418.89 ఎకరాలకు వేలం నిర్వహించారు. వేలంలో 6.02 ఎకరాలకు 12 మంది డిపాజిట్లు కట్టి పాల్గొనగా ఆలయానికి మునుపటి కంటే 3,150 రూపాయలు ఆదాయం పెరిగిందని ఈఓ కె.విజయ్‌కుమార్ తెలిపారు. 14న బుధవారం మోపిడి గ్రామంలోగల స్వామివారి ఆలయ భూములకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ పంపిణీ


వేరుశనగ బస్తాలను అందచేస్తున్న ఎంపిపి కరణం పుష్పావతి

**విడవనకల్లు, జూన్ 13 ప్రభాత వార్త** : మండలంలోని గడేకల్లు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం రైతులకు సబ్సిడీపై వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిపి కరణం పుష్పావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పురస్కరించుకుని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వేరుశనగ అవసరమైన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదుచేసుకుంటే వారికి సబ్సిడీపై వేరుశనగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, 40 శాతం సబ్సిడీలో రైతులకు వేరుశనగ అందించడం జరుగుతుందని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుశీల, వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, ఉమాశంకర్, హంపయ్య, శివారెడ్డి, గోరవ మహేష్, వ్యవసాయ సహాయకులు విజయ్‌కుమార్, భూపతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం వైఎస్ జగన్ విద్యకు అందిస్తున్న ప్రోత్సాహం విద్యార్థుల ప్రగతికి పునాది


విద్యాకానుక కిట్లను అందచేస్తున్న ఎంపిపి కరణం పుష్పావతి

**విడపనకల్లు, జూన్ 13 ప్రభాతవార్త** : మండలంలోని గడేకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కరణం పుష్పావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎంపిపి చేతుల మీదుగా కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, రైతుల అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నారని, విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యాకానుక కిట్ల ద్వారా దుస్తులు, బూట్లు, సాక్సులు, బ్యాగులు, బెల్ట్, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను ఎంతో నాణ్యతగా మన్నికగల కిట్లను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందచేయడం జరుగుతోందని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు మనోహర్‌రావు, విడపనకల్లు వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, ఉమాశంకర్, మాజీ ఎంపిటిసి ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగు పెంచండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎఓ

**గుత్తి, జూన్ 13 ప్రభాతవార్త** : నామమాత్రపు పెట్టుబడితో తక్కువ వ్యవధిలోనే దిగుబడులు ఇచ్చే చిరుధాన్యాల సాగు పట్ల రైతులు చొరవ చూపాలని మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహమ్మద్, తహాశీల్దార్ మహబూబ్‌బాషలు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం రైతులకు అవగాహనసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యానికి ఉపకరించే కొర్ర, రాగి, జొన్న, తదితర చిరుధాన్యాలు సాగుచేయాలని తక్కువ సాగునీటితోనే రైతులు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచులు, జెడ్‌బిఎఫ్ సిబ్బంది, ఎంపిఇఒలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలి


మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 13 ప్రభాతవార్త** : గుత్తి ప్రభుత్వ వైద్యశాలలో ప్రజల సౌకర్యార్థం ట్రామా సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విమోచనసమితి కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం మంజూరు చేసినప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు. రెండు జాతీయ రహదారులు, రైల్వే జంక్షన్ వున్నందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం వుందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో నూతన భవనాలు నిర్మించడంతో వాటిలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ యల్లప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్య క్రమంలో జ్ఞానేశ్వర్‌రెడ్డి, రాజేష్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర జయప్రదంకై జనసైనికులు ప్రత్యేకపూజలు


జనసైనికులు పూజలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 13 ప్రభాతవార్త** : జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ మంగళవారం జనసేన పార్టీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు గావించారు. చెరువుకట్టపై వెలసిన శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. యాత్ర నిర్విఘ్నంగా సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు వెంకటేష్, సురేష్, వెంకటపతి, దుర్గాప్రసాద్, హేమంత్, చాంద్‌బాష, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వృద్ధుడు మృతి

**గుత్తి, జూన్ 13 ప్రభాతవార్త** : పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మంగళవారం జయన్న (80) అనే వృద్ధుడు ఆకస్మికంగా మృతి చెందాడు. మండలంలోని ఇసురాళ్లపల్లికి చెందిన ఇతను తనకు సంతానం లేకపోవడంతో ఆస్తులను తమ్ముని కుమారుని పేరిట రిజిస్ట్రేషన్ చేయడానికి వచ్చాడు. అయితే వున్నఫలంగా అక్కడ కుప్పకూలి మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు పంచనామా నిర్వహించారు.

## తహాశీల్దార్‌ను సన్మానించిన ఎంఆర్‌పిఎస్ నాయకులు


తహాశీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**విడపనకల్లు, జూన్ 13 ప్రభాతవార్త** : మండల నూతన తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బి.ఈరమ్మను ఎంఆర్‌పిఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తహాశీల్దార్‌ను కలిసిన వారిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కెంగూరి ఎర్రిస్వామి, అల్లెప్ప, తిప్పయ్య, బి.వీరేష్, వీరభద్ర, తదితరులు వున్నారు.

## కరియమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న జిబి శివకుమార్


ఉత్సవాల్లో జిబి శివకుమార్

**గుడిబండ, జూన్ 13 ప్రభాతవార్త** : మండల పరిధిలోని గుణేమోరబాగల్ గ్రామంలో కరియమ్మ దేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్కప్ప కుమారులు శేఖర్, మంజునాథ్ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, సీనియర్ పాత్రికేయులు బిహెచ్ రాయుడు, మండలపల్లి సర్పంచు అశ్వత్, మాజీ సర్పంచు ఈరలకప్ప పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్‌సిపి యువ నాయకులు ప్రదీప్, ప్రదీప్‌గౌడ్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమావేశానికి హాజరైన తేదేపా నాయకులు


మాదిగల ఆత్మీయ సమావేశంలో తేదేపా నాయకులు

**గుడిబండ, జూన్ 13 ప్రభాతవార్త** : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ తమ కమిటీ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నామని, మాగల జనాభా ప్రాతిపదికన సమతుల్యం పాటిస్తామని నారా చంద్రబాబునాయుడు చెప్పడంతో మాదిగలంతా మీ వెంటనే ఉంటామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ, కార్యదర్శిలు హనుమంతరాయప్ప, మల్లేష్, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు మురళీ, నియోజకవర్గం డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మహంతేష్, ఐటిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు భూతరాజు, నాగేష్, చెన్నప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అసమ్మతినేతల మాటలు నమ్మవద్దు

### - మండల వైకాపా నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**గుడిబండ, జూన్ 13 ప్రభాతవార్త** : మడకశిర నియోజకవర్గంలోని వైకాపా అసమ్మతినేతల మాటలు నమ్మవద్దని మండల వైకాపా నాయకులు చంద్రశేఖర్, ఎంజారేగౌడ్, రంగస్వామి, రమేష్ వైకాపా పార్టీ శ్రేణులనుకోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి పనైపోయిందంటూ మంత్రిచెప్పినట్టు లేనిపోని అసత్య ఆరోపణలుచేస్తూ వైకాపా అసమ్మతినాయకులు ప్రజలను మభ్య పెడుతున్నారని కావున ప్రజలెవరూ వారి మాటలను నమ్మవద్దని కోరారు. మడకశిర నియోజకవర్గంలో ఎంఎల్ఎ అభ్యర్థిగా అధిష్టానం ఎవరికీ అవకాశం ఇచ్చినా వైకాపా పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడుచంద్రశేఖర్, సర్పంచులు ఎంజారేగౌడ్, రంగస్వామి, లక్ష్మినారాయణ, ఎంపిటిసి రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రామచంద్ర, సచివాలయ కన్వీనర్లు రాయుడు, శివరాజ్, బోరన్న, పాల్గొన్నారు.

## కమిషనర్,అసిస్టెట్ కమిషనర్లకు అదనపు బాధ్యతలు




**ధర్మవరం,జూన్ 13, ప్రభాతవార్త:** ధర్మవరం మున్సిపాలిటి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న బండి శేషన్నను తాడిపత్రి మున్సిపాలి టికి అదనపు బాధ్యతలను, అదేవింధంగా అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డిని ఎఫ్ఎసి క్యాడర్‌లో పుట్టపర్తి మున్సిపల్ కమాషనర్‌గా బదిలీ చేశారు.ఈ రెండు మున్ని పాలిటిలలో వేరేకమిషనర్లు వచ్చేంతవరకు బండి శేషన్న, మధుజూదన్‌రెడ్డిలు విధులు కొనసాగిస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.


## విద్యాకానుక కిట్లు పంపిణి


విద్యాకానుక కిట్లను పంపిణి చేసిన దృశ్యం

**ధర్మవరం, జూన్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని స్థానిక బిఎస్ఆర్ బాలుర,బాలికల ఉన్నత సాఠశా లలోని అలాగే సుందరయ్య నగర్‌లో గల గణేష్ మున్సిపల్ హైస్కూల్,నెహ్రు నగర్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన విద్యా కానుక కిట్లను మున్సిపల్ ఛైర్మన్ కాచర్ల లక్ష్మి, కోటిరెడ్డి సుజాత,కత్తి ఆదిలక్ష్మి,వార్డు కౌన్సిలర్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఛైర్మన్ మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నేడు విద్యా వ్యవస్థ మరింత మెరుగు పడింతని తెలిపారు.గతంలో కన్నా నేడు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించబడిందని తెలిపారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని,లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఉమాపతి,లక్ష్మినారాయణరెడ్డి, నాగేంద్ర, రాంప్రసాద్, కౌన్సిలర్లు కేతలోకేష్,నీలురివెంకటరాయుడు,కోటిరెడ్డి బాల్‌రెడ్డి, కత్తే పెద్దన్న,పాఠశాల కమిటీ ఛైర్మన్‌లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందరి కృషితోనే పట్టణ పరిశుభ్రత సాధ్యం

### - మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న


పట్టణ వీధులను పరిశీలిస్తున్న దృశ్యం

**ధర్మవరం,జూన్ 13, ప్రభాతవార్త:** పట్టణ పరిశుభ్రతకు సానిటరి విభాగం అధికారులు సిబ్బంధి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న,అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి పేర్కొ న్నారు.ఈ సందర్బంగా మంగళవారం తెల్లవారు జామున పట్టణంలోని పలు వార్డుల్లో శానిటరిని ఆకస్మికంగా తనఖీలు చేశారు.శానిటరి విభాగంతో లేదా సచివాలయంలో కాని విధులకు రాకుండా దుమ్మ కొడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.పట్టణం పరిశుభ్రంగా ఉంటే రోగాలు కూడా దరి చేరవని,చెత్తను కూడా తెలపిన ఆటోలకు,ట్రాక్టర్లకు వేస్తూ కృషి చేయాలన్నారు.ప్రజల నుండి ఫిర్యాదులు అందరాదని,అలా అందితే శానిటరీ విభాగంలోనీ వారికి కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెర్ మహబూబ్ భాషాతో పాటు మేస్త్రీలు ఆంజనేయులు,నాగరాజు,సానిటరీ కార్యదర్శి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికంగా పేదలందరికి సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి



సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తలుపుల, జూన్ 13 ప్రభాతవార్తః

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అర్హతే ప్రామాణికంగా పేదలందరికి సంక్షేమ విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలపరిదిలోని లక్కసముద్రం పంచాయితీ పరిది నందు నందు గల రెడ్డెంవారిపల్లి,గొల్లపల్లి గ్రామాల యందు గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.ఎమ్మెలే య ప్రతి ఇంటి గడప తొక్కుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడి డ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేస్తూ పథకాల గురించి అడిగి తెలుసుకొన్నారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడిక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు.కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు,ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపెస్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందన్నారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోఎంపిపి రఫినాయక్, సుదర్శన్‌రెడ్డి,సర్ప ంచులు శ్రీరామిరెడ్డి, షేక్షావలి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి,ఫయాజ అహమ్మద్,మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి,టీచర్ టోపి రమణ, గోపాల్‌రెడ్డి మౌళా,వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి,లోకనాథరెడ్డి,తదితర నాయకులు,కార్యకర్తలు వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

# పేదింటి పిల్లలకు ప్రభుత్వ విద్యను అందించడమే సిఎం జగన్ లక్ష్యం

## -వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు




సమావేశంలో బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, జూన్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా పేదింటి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు మనబడి నాడు - నేడు కింద శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు తలదన్నే రీతిలో పునర్‌నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం జగనన్న విద్యాకానుక కింద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, పెన్నులు, యూనిఫామ్, బూట్లు, సాక్సులు, స్కూల్ బ్యాగ్, తదితర వాటిని అందచేశారు. విద్యార్థుల తల్లులకు అమ్మఒడి పథకం కింద 15 వేల రూపాయలు అందచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కాశెప్ప, హెచ్ఎం విజయలక్ష్మి, ఎంపిటిసి వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డు మెంబర్లు తిరుపతి, పరమేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు కోట చౌదరి, చిట్టెంరెడ్డి బాలిరెడ్డి, ఉపాధ్యాయులు విశ్వనాథ్, నాగన్న, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు గర్జన ప్రచార జాత కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

నీటి సాధనకై జూన్ 10 నుండి 20వ వరకు చేపట్టిన రైతు గర్జన ప్రచారజాత కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా దేశంలో అతితక్కువ వర్షపాతం కలిగిన జిల్లా అని ఈ జిల్లా ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వాలని జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు దశాబ్దాల నుండి ఆందోళన చేసిన ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తుంగభద్ర జలాశయం నుండి ఎగువ కాలువ శ్రీశైలం డ్యాం నుండి బ్యాక్ వాటర్ ఆధారంగా హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు, తాగునీరు అందించడానికి ఈ రెండు కాలువల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ కాలువ నుండి దిగువ ప్రాంతమైన అనంతపురం జిల్లాకు నీరు రాకుండా చేయడానికి కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం బచావత్ట్రిబ్యునల్‌లో ఏమాత్రం నీటి కేటాయింపులు లేనప్పటికి అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకుందన్నారు. అప్పర్‌భద్ర మరొక ప్రాజెక్ట్‌కు కేంద్ర జలసంఘం ద్వారా దొడ్డిమార్గంలో అనుమతులు పొందారని ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వకూడదు, నిధులు ఇవ్వకూడదన్నారు. అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే బళ్లారి, అనంతపురం, కడప జిల్లాలు తీవ్రంగా నష్టపోయి ఈ జిల్లాల్లో ఆయకట్టు ఎడారిగా మారుతు ందన్నారు. కావునా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ఆపాలని పెద్దఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకు ఈ నెల 21న అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రైతు గర్జన సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ రైతుగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెద్దిరాజు, డిహెచ్‌పిహెచ్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు రమేష్, పెద్దన్న, దేవుడు, లక్ష్మినారాయణ, సురేంద్ర, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్పేస్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూసిపన స్పేస్ కళాశాల విద్యార్థులు

కదిరి, జూన్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో స్పేస్ కళాశాల విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబర్చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపిసి విభాగంలో నాఫియా 462 మార్కులు సాధించి స్టేట్ 5వ ర్యాంకును కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఎంపిసి విభాగంలో గాయత్రి 436, కెఎస్ అజ్ర 435, రుమాన 432, మితిల్ గౌడ్ 422, ఆలియా, కిరన్నగౌడ్ 415, బైపీసీ విభాగం యశ్వంత్‌కుమార్ 422, సిఇసి విభాగంలో కిరణ్‌కుమార్ 469 మార్కులు సాధజంచి టౌన్ టాపర్లుగా విజయఢంకా మోగించినట్లు తెలిపారు. మరికొంత మంది విద్యార్థులు 400లకుపైగా మార్కులు సాధించారు. అత్యధిక ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, అందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి



ప్రధాన శాస్త్ర వేత్తకు వినతిపత్రం అందజేస్తున్న సిఐయుటి నాయకులు

కదిరి, జూన్ 13 ప్రభాతవార్త

అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని సిఐటియు నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. ఐదు నెలలుగా కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలన్నారు. పిఎఫ్ స్లిప్ వివరాలు సకాలంలో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ నరసింహులు, నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, ఫైరోజ్, గంగప్ప, విజయలక్ష్మి, శారద, ఫాతిమా, లక్ష్మిబాయి తదితరులు ఉన్నారు.

# పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన సిఐ



రికార్డులను పరిశీలిస్తున్న సిఐ రాజేంద్రప్రసాద్‌యాదవ్

అమడగూరు, జూన్ 13 ప్రభాతవార్త

అమడగూరు పోలీసుస్టేషన్‌ను మంగళవారం నల్లమాడ నూతన సిఐ రాజేంద్రప్రసాద్‌యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నల్లమాడ సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల్లో శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలో కర్నాటక మద్యం, గుట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది రమేష్, ప్రకాష్, భాస్కర్, చంద్ర, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులు సన్మానిస్తున్న చవ్వా గోపాల్‌రెడ్డి

యాడికి, జూన్ 13 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను మంగళవారం క్లాస్-1 కాంట్రాక్టర్ చవా వ గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలలో ఏపి రెసిడెన్షియల్ పాఠశాలకు 17 మంది విద్యార్థులు ఎంపిక కావడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రణాళిక బద్దంగా, అంకితభావంతో విద్యార్థులు పోటీ పరీక్షకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులదేనని చవ్వా గోపాల్‌రెడ్డి అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులను మనం సన్మానించడం అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాశెప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దన్న, నగరూరు హెచ్ఎం శివరామిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి వైసీపీ ప్రభుత్వానికి రెండు కళ్ళు

## - జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ యం.లిఖిత - ఆమిద్యాల గ్రామంలో ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



ఆమిద్యాల గ్రామంలో ప్రజలకు బ్రోచర్లను అందిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ యం.లిఖిత



ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకొంటున్న నేతలు

ఉరవకొండ, జూన 12 ప్రభాతవార్త

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ యం.లిఖిత అన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా జరుగగా వారు హాజరయ్యారు. వారు గ్రామానికి చేరుకోగానే పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వారు ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించే బ్రోచర్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో కళ్లముందరే అభివృద్ధి కనిపిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కళ్లుండీ చూడలేని కబోదులుగా మారి రంధ్రాన్వే షణ చేస్తూ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, కమ్మ, బెస్త, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.వి.రమణ, కె.గోవిందు, నాయకులు బిరిదేపల్లి రాజేష్, మూలగిరిపల్లి ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్లకు కిట్లు పంపిణీ



గ్రామ సర్వేయర్లకు కిట్లను అందచేస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో యాడికి మండలంలో జరుగుతున్న రీ సర్వే పని నిమిత్తం గ్రామ సర్వేయర్లకు ప్రభుత్వం నుండి మంజూరు చేసిన గ్రామ సర్వేయర్ కిట్లను మంగళవారం తహశీల్దార్ అలెగ్జాండర్ చేతుల మీదుగా అందచేశారు. మంగళవారం నాటికి మండలంలో గల ఐదు రెవెన్యూ గ్రామంలో 4331.89 ఎకరాల భూమి రీ సర్వే పూర్తి చేసినట్లు రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి సచివాలయ సర్వేయర్లు భార్గవ్, నారాయణస్వామి, దావూద్, మహబూబ్‌బాష, మౌలాలి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఉద్యోగిపై వైసిపి నాయకుడు దౌర్జన్యం



సచివాలయం ఉద్యోగిపై దాడి చేస్తున్న వైసిపి నాయకుడు

పుట్లూరు, జూన్ 13 ప్రభాతవార్త

మండలంలోని మడ్డిపల్లి గ్రామ సచివాలయంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ రవితేజపై వైసిపి నాయకుడు శ్రీనివాసులురెడ్డి దౌర్జన్యానికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. గత నెల రోజుల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి తన తోటలో సాగుచేసిన పండ్లతోటలు నష్టపోవడంతో అధికారులకు నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నానని కాగా తనకు పరిహారం అందలేదని ఆవేశంతో రైతు భరోసా కేంద్రం వద్ద వున్న రవితేజ చొక్కా పట్టుకుని బయటకు లాగి కొట్టడం జరిగింది. ఈ విషయమై రవితేజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు.

# అనంతపురం క్రికెట్ లీగ్ ఛాంపియన్స్ కోగటం వారియర్స్

## - సెంచరీ సాధించిన కెహెచ్ వీరారెడ్డి



కోగటం వారియర్స్ జట్టు ఛాంపియన్



సెంచరీ సాధించిన కెహెచ్ వీరారెడ్డి



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఎపికయిన జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 13,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో మంగళవారం అనంత రైజింగ్ స్టార్స్ మరియు కోగటం వారియర్స్ మధ్య జరిగిన అనంతపురం క్రికెట్ లీగ్ 1వ ఎడిషన్ ఫైనల్స్‌లో కోగటం వారియర్స్ ఛాంపియన్‌గా నిలిచింది.టాస్ గెలచి అనంత వారియర స్ ఫీల్డ్ ఎంచుకుంది.కోగటం వారియర్స్ 3 వికెట్లు కోల్పోయి 185 పరుగులు సాధించారు.బ్యాట్స్‌మెన్ కెహెచ్ వీరారెడ్డి 62 బంతుల్లో 113 పరుగులు,కెఎస్ఎస్ అంకిత్ 30 బంతుల్లో 27 పరుగులు,బిఎస్ వినయ్ కుమార్ 19 బంతుల్లో 18 పరుగులు చేశారు.అనంతరం అనంత రైజింగ్ స్టార్స్ 10 వికెట్లు కోల్పోయి 165 పరుగులు సాధించారు.బ్యాట్స్‌మెన్ పి.అర్జున్ టెండూల్కర్ 37 బంతుల్లో 67 పరుగులు,బి.ప్రశాంత్ 18 బంతుల్లో 32 పరుగులు,జయంత్ కృష్ణ 20 పరుగులు చేశారు.బౌలర్లు ఎ.జగన్‌మోహన్‌రెడ్డి లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ 6/30,టి.ప్రదీప్‌రెడ్డి 2/38.కోగటం వారియర్స్ 20 పరుగుల తేడాతో గెలచి,ఛాంపియన్స్‌గా నిలచారు.మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ జగన్ మోహన్‌రెడ్డి(కోగటం వారియర్స్), అత్యంత విలువైన ఆటగాడు బిఎస్.వినయ్ కుమార్ (కోగటం వారియర్స్)బెస్ట్ బ్యాటర్ కెహెచ్ వీరారెడ్డి (కోగటం వారియర్స్),ఉత్తమ బౌలర్ ఎంకె లోహిత్ సాయి కిషోర్ (అనంత రైజింగ్ స్టార్స్),ఉత్తమ వికెట్ కీపర్ భువనేశ్వర్ (శరవణ స్లగ్గర్స్).ముగింపు వేడుకలో పి.సాయి కృష్ణ మాట్లాడుతూ జిల్లా క్రికెటర్లకు ఏడిసిఏ ద్వారా అందించిన అత్యుత్తమ ప్లాట్‌ఫారమ్‌ను తాము ఉపయోగించు ఉంటామని మరియు ఆటగాళ్ల నమోదును మొత్తం 144 మంది ఆటగాళ్లను వేలానికి నమోదు చేశామని,ఆపై 72 మంది ఆటగాళ్లను జట్లకు ఖరారు చేశామని తెలిపారు.టీమ్‌లను ముందుకు తీసుకెళ్లిన ఎసిఎల్‌కు అవకాశం కల్పించినందుకు స్పాన్సర్‌లకు సత్యనారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి మాట్లాడుతూ టోర్నీలో విజయం సాధించేందుకు అందరం కలసి పనిచేశామని అన్నారు.దీన్ని సాకారం చేసినందుకు ఎసీఏ,ఏడిసిఏ,ఆర్‌డిటి మరియు స్పాన్సర్‌లకు ధన్యావా దాలు.ఈ కార్యక్రమంలో ఏడిసిఏ సంయుక్త కార్యదర్శి వి.భీమలింగారెడ్డి,ఏడిసిఏ కోశాధికారి షబ్బీర్ అహ్మద్,ఏఎంసీఏ కార్యదర్శి టీ.వీ.చంద్ర మోహన్‌రెడ్డి,కదిరి కార్యదర్శి నజీర్ అహమ్మద్, రాయలసీమ కింగ్స్ ఎం.శ్రీనాథ్‌రెడ్డి,రఫీ,సభ్యులు ఏడిసిఏ,సత్యనారాయణ,ప్రెసిడెంట్,రాప్తాడు మండల క్రికెట్ అసోసియేషన్,కోగటం విజయ భాస్కర్‌రెడ్డి,డిప్యూటి మేయర్,కోగటం వారియర్స్,సుప్రజా చౌదరి డాక్టర్ వర్ష హస్పిటల్స్,అనంత రైజింగ్ స్టార్స్,నవీన్ కుమార్,ఆహార్ పుడ్స్,స్పార్టాన్స్ టీమ్,శ్రీనివాస శరవణ హాస్పిటల్,శరవణ స్లగ్గర్స్,ముకళీ కృష్ణ క్రాంతి హాస్పిటల్,ట్రోఫీస్ స్పాన్సర్స్,శిక్షకులు శర్మస్ వలి,మహేశ్వర్, నరేష్,ప్రవీన్, దాదా ఖలందర్,భార్గవ్,ఆర్.కుమార్,బొమ్మన్న ఎస్ మరియు సి.కోచ్‌లు షోయాబ్ తదతరులు పాల్గొన్నారు.

# నూతన డిఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు



డిఎస్‌పి, సిఐలను సత్కరిస్తున్న వైకాపా నాయకులు

యాడికి, జూన్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో మంగళవారం నూతన డిఎస్‌పి గంగయ్య, సిఐ శంకర్‌రెడ్డిలను మండల వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పోలీసుశాఖకు, శాంతిభద్రతలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట తలారి నాగేష్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సభకు తరలివెళ్లిన ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న లక్ష్మణ్

యాడికి, జూన్ 13 ప్రభాతవార్త

మంగళగిరిలో మంగళవారం తేదేపా ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనము కార్య క్రమానికి అనంతపురం జిల్లా ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్ కుటుంబసభ్యులతో తరలివెళ్లారు. మాదిగల వివిధ సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై రాష్ట్రస్థాయి తేదేపా నాయకుల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార క్రమానికి యాడికి మండలం నుండి అనిల్, బాలచంద్ర, విశ్వనాథ్, రామకృష్ణ, మహేష్, తదితరులు తరలివెళ్లారు.

